సాక్షి పల్నాడు

ఆదివారం । 2 । జూన్ । 2024



కరపత్రాల ఆవిష్కరణ

వినుకొండ(నూజెండ్ల): పేరెంట్స్ అండ్ టీచర్స్ హోమ్ విజిట్‌లో భాగంగా నడిగడ్డలోని డాక్టర్ బోడేపూడి హనుమయ్య, సుప్రభాత్ జెడ్పీ హైస్కూలులో కరపత్రాలను ఆవిష్కరించారు.



బండ్లమ్మ సేవలో కమిషనర్

పిట్టలవానిపాలెం: చందోలు గ్రామంలో ఉన్న బగళాముఖి అమ్మవారి దేవాలయాన్ని రాష్ట్ర దేవాదాయశాఖ కమిషనర్ సత్యనారాయణ సందర్శించారు. ప్రత్యేక పూజలు చేశారు.



సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జున సాగర్ జలాశయ నీటిమట్టం శనివారం 504.60 అడుగుల వద్ద ఉంది. ఎస్‌ఎల్‌బీసీకి 800 క్యూసెక్కులు విడుదలవుతోంది.

న్యూస్‌రీల్

ప్రారంభమైన దూరవిద్య పరీక్షలు



నరసరావుపేటఈస్ట్: ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం (దూరవిద్య) ఆధ్వర్యంలో శనివారం పదో తరగతి, ఇంటర్మీయేట్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. జిల్లాలో 10 పరీక్ష కేంద్రాలలో మధ్యాహ్నం 2.30గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తున్నారు. తొలిరోజు జరిగిన పదో తరగతి పరీక్షకు 578 మంది అభ్యాసకులకుగాను 524మంది హాజరయ్యారు. ఇంటర్ లాంగ్వేజ్ పరీక్షకు 391మందికిగాను 354మంది హాజరయ్యారు. జిల్లా విద్యాశాఖాధికారి ఎం.వెంకటేశ్వర్లు సత్తెనపల్లిలోని జెడ్పీ హైస్కూల్ (సుగాలీ కాలనీ), ఏపీఎస్‌డబ్ల్యూఆర్ పరీక్ష కేంద్రాలను సందర్శించి పరీక్ష నిర్వహణ తీరును పరిశీలించారు. పరీక్ష కేంద్రంలో మౌలిక వసతుల కల్పనతో పాటు ప్రతి పరీక్ష కేంద్రానికి ఇద్దరు చొప్పున సిట్టింగ్ స్క్వాడ్‌ను నియమించినట్లు డీఈఓ వెంకటేశ్వర్లు తెలిపారు. మాస్ కాపీయింగ్‌కు ఆస్కారం లేకుండా పకడ్బందీగా పరీక్షలు నిర్వహిస్తున్నట్టు స్పష్టం చేశారు.

విద్యాశాఖ వెబ్‌సైట్‌లో డీఎడ్ సెకండియర్ ఫలితాలు

గుంటూరు ఎడ్యుకేషన్: డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ (డీఎడ్) ద్వితీయ సంవత్సర 2022-24 రెగ్యులర్, 2020-22, 2021-23 ప్రైవేటు బ్యాచ్‌లకు సంబంధించి గత జనవరిలో జరిగిన పరీక్షల ఫలితాలను ప్రభుత్వ పరీక్షల విభాగం ప్రకటించినట్లు డీఈఓ పి.శైలజ శనివారం ఓప్రకటనలో తెలిపారు. మార్కుల జాబితాను www. bse. ap. gov. in నుంచి పొందవచ్చని పేర్కొన్నారు. రీ-కౌంటింగ్ కోసం దరఖాస్తు చేసేందుకు ఈనెల 10వ తేదీలోపు ప్రతి సబ్జెక్టుకు రూ.500 చొప్పున నేరుగా ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్‌కు చెల్లించాలని సూచించారు.

ఏఎన్‌యూకు రెండు రోజులు సెలవులు

ఏఎన్‌యూ: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయానికి రెండు రోజులు సెలవులు ఇచ్చినట్లు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.కరుణ తెలిపారు. విశ్వవిద్యాలయంలో 2024 సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఓట్ల లెక్కింపు ఉన్నందున వీసీ ఆచార్య పి.రాజశేఖర్ ఆదేశాల మేరకు సెలవులు ఇచ్చామన్నారు. వర్సిటీలో పనిచేస్తున్న ఉద్యోగులకు ఈ నెల 3, 4 (సోమ, మంగళ వారాలు) తేదీలలో సెలవులు కేటాయించినట్లు రిజిస్ట్రార్ తెలిపారు.

నిమ్మకాయల ధరలు

తెనాలి: గుంటూరు జిల్లా తెనాలి మార్కెట్ యార్డులో శనివారం క్వింటా నిమ్మకాయలు కనిష్ఠ ధర రూ.4600, గరిష్ఠ ధర రూ.6300, మోడల్ ధర రూ.5500 వరకు పలికింది.

ప్రజా తీర్పును గౌరవించాల్సిందే

- శాంతి భద్రతలకు భంగం కలగడానికి వీల్లేదు
- పల్నాడు జిల్లా కలెక్టర్ శ్రీకేశ్ బి లత్కర్
- సత్తెనపల్లిలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్ అవగాహన సమావేశం



సత్తెనపల్లిలో పోలీసు బలగాలతో ఫ్లాగ్‌మార్చ్‌లో కలెక్టర్ శ్రీకేశ్ బి లత్కర్, ఎస్పీ మలికా గార్గ్

సత్తెనపల్లి: సార్వత్రిక ఎన్నికలకు సంబంధించిన ప్రజా తీర్పు ఎలా ఉన్నా ప్రతి ఒక్కరూ గౌరవించాల్సిందేనని పల్నాడు జిల్లా కలెక్టర్ శ్రీకేశ్ బి.లత్కర్ అన్నారు. జూన్ 4న జరగనున్న సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్‌ను పురస్కరించుకొని పల్నాడు జిల్లాలో ఎలాంటి అల్లర్లు, గొడవలు చోటుచేసుకోకుండా జిల్లా ఎస్పీ మలికా గార్గ్ ఆధ్వర్యంలో శనివారం సత్తెనపల్లిలో నరసరావుపేట రోడ్‌లోని చెక్ పోస్ట్ వద్ద నుంచి తాలూకా సెంటర్ వరకు పోలీస్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ శనివారం నిర్వహించారు. అనంతరం తాలూకా సెంటర్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కలెక్టర్ శ్రీకేశ్ బి.లత్కర్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమని, ప్రజలు తీర్పును అందరూ గౌరవించాలన్నారు. దీనిని వ్యతిరేకించి గొడవలు, అల్లర్లకు దిగితే సహించేది లేదన్నారు. జిల్లాలో గొడవలు, అల్లర్లు వంటివి జరగడానికి వీల్లేదన్నారు. ఎగ్జిట్ పోల్స్ ఎలా ఉన్నా ఇంట్లో ఉండి ప్రశాంతంగా చూడాలే తప్ప రోడ్లపైకి వస్తే పోలీస్ పవర్ చూపిస్తారన్నారు. విజయోత్సవాలు, ర్యాలీలు, బాణసంచా కాల్చటానికి అనుమతులు లేవన్నారు. కౌంటింగ్ అనంతరం కూడా శాంతిభద్రతలను పర్యవేక్షిస్తామని తెలిపారు. ఎక్కడైనా ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తే వెంటనే పోలీసుల దృష్టికి తీసుకు రావాలన్నారు. ముఖ్యంగా జూన్ 5న పల్నాడు జిల్లాలో ఒక్క అవాంఛనీయ సంఘటన కూడా జరగలేదనేది రాష్ట్ర వ్యాప్తంగా వినిపించాలన్నారు. తప్పు చేస్తే ఏ రాజకీయపార్టీకైనా ఒకటే రూల్ అని, పోలీసులంతా న్యూట్రల్‌గా ఉండాలన్నారు.

ఉద్యోగాలకు పోలీస్ రిపోర్టు తప్పనిసరి

జిల్లా ఎస్పీ మలికా గార్గ్ మాట్లాడుతూ శాంతిభద్రతలకు విఘాతం కలిగించకుండా పోలీసులకు సహకరించాలన్నారు. జాతీయ స్థాయిలో పల్నాడు జిల్లాకు మంచి పేరు రావాలని, పల్నాడు పేరు భవిష్యత్తులో ఎలా ఉండాలో మీ అందరి చేతుల్లోనే ఉందన్నారు. ఫ్రెండ్లీ పోలీస్ కావాలో లేదో ఆలోచన చేసుకోవాలన్నారు. కౌంటింగ్ అనంతరం గెలుపొందిన వారు కేక్ కటింగ్, పార్టీ కార్యాలయాల వద్ద గుమ్మి కూడడం వంటివి నిషేధమన్నారు. అలా కాకుండా నిబంధనలను వ్యతిరేకించి రోడ్లపైకి వస్తే శిక్ష తప్పదన్నారు. సోషల్ మీడియాలో ఫేక్ న్యూస్ పెట్టినందుకు నరసరావుపేటలో ఒకరిని అరెస్ట్ చేసి జైలుకు పంపామని, సత్తెనపల్లిలో ఒక పార్టీ కార్యాలయ వాచ్‌మెన్‌పై దాడి చేసిన వారిని కూడా జైలుకు పంపామని చెప్పారు. చట్టంలో ఉన్నది ఉన్నట్లు చేస్తామని, ఖాకీ తడాఖా చూపిస్తారా లేదా అని ప్రశ్నించగా ... చూపిస్తామంటూ బలగాలు గట్టిగా శబ్దం చేశాయి. సమావేశంలో సత్తెనపల్లి ఆర్వో వి.మురళీకృష్ణ, సత్తెనపల్లి డీఎస్పీ జి.గురునాథ్‌బాబు, సీఐలు, ఎస్‌ఐలు పాల్గొన్నారు.



వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

నేరస్తులను గుర్తించడమే లక్ష్యం

- మద్యం, మారణాయుధాలు, నేరస్తులనే గుర్తించటమే లక్ష్యం
- జిల్లా వ్యాప్తంగా పోలీసులు నాకా బందీ నిర్వహణ
- 465 బైకులు, ఆరు ఆటోలు, మూడు కార్లు సీజ్
- మీడియాకు తెలిపిన ఎస్పీ మలికా గార్గ్

నరసరావుపేట: ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో జిల్లాలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా అక్రమ మద్యం, మారణాయుధాలు, నేరస్తులను గుర్తించడమే లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా చర్యలు తీసుకున్నామని జిల్లా ఎస్పీ మలికా గార్గ్ పేర్కొన్నారు. శనివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా శుక్రవారం రాత్రి 34 పోలీసుస్టేషన్ల పరిధిలో 500 మందికి పైగా పోలీసు సిబ్బంది, కేంద్ర సాయుధ బలగాలు నాకా బందీ నిర్వహించారన్నారు. సరైన రికార్డులు చూపించని వారి నుంచి 465 బైకులు, ఆరు ఆటోలు, మూడు కార్లు సీజ్ చేశామని తెలిపారు. ఈ వాహన తనిఖీ లక్ష్యం అసాంఘిక కార్యక్రమాలకు అడ్డుకట్ట వేయడమేనన్నారు. అంతర్ జిల్లా చెక్‌పోస్ట్, అంతర్రాష్ట్ర చెక్‌పోస్టులలో భారీస్థాయి సిబ్బందితో వాహనాల తనిఖీ జరిగిందన్నారు. గురజాల సబ్ డివిజన్‌లోని దాచేపల్లి మండలంలో గల పొందుగల అంత రాష్ట్ర చెక్‌పోస్ట్ వద్ద వాహన తనిఖీని తానే స్వయంగా పర్యవేక్షించామన్నారు. ఈ సమయంలో సామాన్య ప్రజలు, మహిళలకు, సీనియర్ సిటిజన్స్‌కు ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రతి వాహనాన్ని చెక్ చేస్తూ పంపాలని, ఏదైనా అనుమానంగా అనిపిస్తే పై అధికారులకు తెలియజేయాలని చెక్‌పోస్ట్ సిబ్బందికి సూచించామన్నారు. అన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిలో లాడ్జిలు, కల్యాణ మండపాలు, హాస్టల్స్‌ని శుక్రవారం రాత్రి తనిఖీలు చేశామని, కొత్త వ్యక్తులకు లాడ్జిలు, హోటళ్లలో రూములు ఇచ్చి ఆశ్రయం కల్పించవద్దని నోటీసులు ఇచ్చామన్నారు. ఆరో తేదీ వరకు బాణసంచా గోదాములు, షాపులు మూసివేయాలని, బాణసంచాలు, మందుగుండు సామగ్రి అమ్మరాదని నోటీసులు జారీ చేశారన్నారు. పోలీసుల సూచనలు పాటించకుండా బాణసంచా విక్రయిస్తే వారిపై చట్టప్రకారం కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జేఎన్‌టీయూలోని కౌంటింగ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన బందోబస్తులోని పోలీసు అధికారులు, సిబ్బందికి బ్రీఫింగ్ ఇచ్చామన్నారు. కౌంటింగ్ సెంటర్ లోపల, బయట అణువణువు సీసీ టీవీ కెమెరాల పర్యవేక్షణలో ఉందన్నారు. పాయింట్ పాయింట్‌కి బందోబస్తు ఏర్పాటు చేశామని, ఎప్పటికప్పుడు డ్రోన్ల సహాయంతో కూడా కౌంటింగ్ సెంటర్ వద్ద పరిస్థితిని, ట్రాఫిక్‌ని సమస్యాత్మక ప్రదేశాల్లో ప్రజల నడవడికలను చెక్ చేస్తున్నామని తెలిపారు. ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా చూడడమే పోలీసు వారి ముఖ్యోద్దేశమని, దీనికి ప్రజలు, ప్రజాప్రతినిధులు తమ వంతు సహకారం అందించాలని కోరారు. జిల్లా అడ్మిన్ ఎస్పీ ఆర్.రాఘవేంద్ర, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

పలు రైళ్లు రద్దు, దారి మళ్లింపు



లక్ష్మీపురం: దక్షిణ మధ్య రైల్వే గుంటూరు డివిజన్ పరిధిలో అభివృద్ధి పనులు జరుగుతున్న నేపథ్యంలో పలు రైళ్లు రద్దు చేయడం జరిగిందని సీనియర్ డీసీఎం ప్రదీప్‌కుమార్ శనివారం తెలిపారు. రైలు నంబర్ (07464) విజయవాడ-గుంటూరు, గుంటూరు-విజయవాడ(07465), గుంటూరు-విజయవాడ(07976), హుబ్లీ-విజయవాడ(17329), రైళ్లు ఈనెల 1వ తేదీ నుంచి జూలై 14 వరకు రద్దు చేయడం జరిగిందని తెలిపారు. విజయవాడ-హుబ్లీ(17330) రైలు ఈనెల 2వ తేదీ నుంచి జూలై 15వ తేదీ వరకు రద్దు చేయడం జరిగిందని తెలిపారు.

- అదే విధంగా న్యూ గుంటూరు స్టేషన్ నుంచి వెళ్లాల్సిన చెన్నై-విజయవాడ(12077), చెన్నై-కాత్రా(16031), చెన్నై-లక్నో జంక్షన్(16093) రైళ్లు ఈనెల 1వ తేదీ నుంచి జూలై 14 వరకు తెనాలి, దుగ్గిరాల, కృష్ణాకెనాల్ మీదుగా దారి మళ్లించడం జరిగిందని తెలిపారు. ప్రయాణికులు గమనించి సహకరించాలని సూచించారు.

భక్తిశ్రద్ధలతో హనుమత్ జయంతి



పొన్నూరు: పొన్నూరులో హనుమత్ జయంతి వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఆంజనేయస్వామి దేవాలయాల్లో స్వామికి విశేష అభిషేకాలు, పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పట్టణంలోని సహస్ర లింగేశ్వర స్వామి, వీరాంజనేయ స్వామి దేవస్థానంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తెల్లవారుజామున విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, పంచామృత అభిషేకం నిర్వహించారు. స్వామిని విశేషంగా అలంకరించారు. మధ్యాహ్నం లక్ష తమలపాకులు, మల్లెపూలతో పూజ, నివేదన, నీరాజనం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. రాత్రి సువర్చలా సమేత వీరాంజనేయ స్వామివారి దివ్య కల్యాణ మహోత్సవం కనుల పండువగా నిర్వహించారు. భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని స్వామిని దర్శించుకున్నారు. కార్యక్రమాలను ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీనివాస్ పర్యవేక్షించారు.

జిల్లా ప్రతిష్టను ఇనుమడింప చేసిన క్రీడాకారులు

- రాష్ట్ర స్థాయి పవర్‌లిఫ్టింగ్ పోటీల్లో పల్నాడు క్రీడాకారుల ప్రతిభ
- పల్నాడు జిల్లాకు 11 బంగారు, 4 రజత, 3 బ్రాంజ్‌మెడల్స్
- పవర్ లిఫ్టింగ్ అంతర్జాతీయ క్రీడాకారుడు పసుపులేటి సురేష్



ప్రతిభ చూపిన క్రీడాకారులను అభినందిస్తున్న సురేష్

సత్తెనపల్లి: పల్నాడు జిల్లా ప్రతిష్టను క్రీడాకారులు ఇనుమడింప చేశారని పల్నాడు జిల్లా అసోసియేషన్ సెక్రటరీ, పవర్ లిఫ్టింగ్ అంతర్జాతీయ క్రీడాకారుడు పసుపులేటి సురేష్ అన్నారు. శనివారం పట్టణంలో నిర్వహించిన అభినందన సభలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మంగళగిరి ఈద్గాలో గత నెల 29 నుంచి 31 వరకు మూడు రోజులపాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్- బెంచ్ ప్రెస్ సబ్ జూనియర్, జూనియర్, సీనియర్, మాస్టర్స్ మెన్, ఉమెన్ పోటీలు ప్రతిష్టాత్మకంగా జరిగాయి. పోటీలలో జిల్లాకు చెందిన 10 మంది క్రీడాకారులు 11 బంగారు, 4 రజత, మూడు బ్రాంజ్ పతకాలు మొత్తంగా 18 పతకాలను కైవసం చేసుకొని ప్రతిష్ట చాటారు.

పల్నాడు జిల్లా సీనియర్, జూనియర్ మెన్ టీమ్ చాంపియన్ షిప్ రెండవ స్థానం, పల్నాడు జిల్లా జూనియర్ ఉమెన్ టీమ్ చాంపియన్ షిప్ మూడో స్థానం, ఓవరాల్‌గా ఏపీ స్టేట్ టీమ్ చాంపియన్ షిప్‌లో మూడో స్థానం కైవసం చేసుకున్నారు. సత్తెనపల్లి మండలం వెన్నాదేవికి చెందిన ఎస్.శరత్ రాష్ట్రస్థాయిలో జూనియర్స్, సీనియర్స్ స్ట్రాంగ్ మెన్ టైటిల్ కైవసం చేసుకున్నాడు.

- జూనియర్ ఉమెన్ విభాగంకు సంబంధించి 53 కేజీల విభాగంలో రొంపిచర్లకు చెందిన ఎం.అనూష (రజత పతకం), 76 కేజీల విభాగంలో టీ.నాగజ్యోతి (గోల్డ్),
- జూనియర్, సీనియర్ మెన్ విభాగానికి సంబంధించి 66 కేజీల విభాగంలో వెన్నాదేవికి చెందిన ఎస్.శరత్ (రెండు బంగారు పతకాలు), 66 కేజీల విభాగంలో దాచేపల్లి, పెదగార్లపాడుకి చెందిన ఎం.అశోక్‌కుమార్ (కాంస్య పతకం), 74 కిలోల విభాగంలో సత్తెనపల్లికి చెందిన పసుపులేటి వంశీకృష్ణ (రెండు బంగారు పతకాలు, రెండు రజిత పతకాలు), 120 కేజీల విభాగంలో గుడిపూడికి చెందిన లింగిశెట్టి శివనాగేశ్వరరావు (నాలుగు బంగారు పతకాలు) కైవసం చేసుకున్నారు.
- సబ్ జూనియర్ మెన్ బెంచ్ ప్రెస్ విభాగంలో 53 కేజీల విభాగంలో కె.కార్తీక్ (బ్రాంజ్ పతకం), 66 కేజీల విభాగంలో షేక్ మొహిద్దిన్ (బంగారు పతకం), సీనియర్ బెంచ్ ప్రెస్‌లో 66 కిలోల విభాగంలో సత్తెనపల్లికి చెందిన టీ.గోపీ (కాంస్యం పతకం), 83 కిలోల విభాగంలో సత్తెనపల్లికి చెందిన షేక్ నజీర్ (బంగారు పతకం), 83 కిలోల మాస్టర్స్-2 విభాగంలో క్రోసూరుకి చెందిన జె.జెమ్స్(రజత పతకం) కైవసం చేసుకున్నారు.

ప్రతిభ చూపిన క్రీడాకారులను పసుపులేటి సురేష్‌తోపాటు పల్నాడు జిల్లా పవర్ లిఫ్టింగ్ ప్రెసిడెంట్ జిమ్ రాజు, ఎగ్జిక్యూటివ్ మెంబర్ మాతంగి సాంబశివరావు, కత్తి పవన్, పసుపులేటి అశోక్‌కుమార్, మాతంగి రాహుల్ గౌతమ్, జి.రమేష్, శాంతయ్య, సత్తెనపల్లి పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు అభినందించారు.

పాలిసెట్ సర్టిఫికెట్ల పరిశీలనకు 300 మంది హాజరు

నేడు 92,001 నుంచి 1,08,000 ర్యాంకు వరకు పరిశీలన

గుంటూరు ఎడ్యుకేషన్: పాలిసెట్-2024 కౌన్సెలింగ్‌లో భాగంగా నల్లపాడులోని ఎంబీటీఎస్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహిస్తున్న సర్టిఫికెట్ల పరిశీలనకు శనివారం 300 మంది విద్యార్థులు హాజరయ్యారు. హెల్ప్‌లైన్ కేంద్ర సమన్వయకర్త టి.శేఖర్ పర్యవేక్షణలో వివిధ శాఖల అధికారులు పాల్గొని సర్టిఫికెట్లు పరిశీలించారు. కాగా ఆదివారం జరగనున్న సర్టిఫికెట్ల పరిశీలనకు 92,001 నుంచి 1,08,000 ర్యాంకు వరకు విద్యార్థులు హాజరు కావాల్సి ఉంది.





ప్రకాశం జిల్లా జట్టు విజయం



నరసరావుపేటఈస్ట్: ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆంధ్ర సెంట్రల్ జోన్ అంతర్ జిల్లాల అండర్-19 బాలుర క్రికెట్ పోటీలలో భాగంగా శనివారం ప్రకాశం, పశ్చిమగోదావరి జిల్లా జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో ప్రకాశం జిల్లా జట్టు 107 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఏసీఏ, ఎస్‌కెఆర్‌బీఆర్ క్రికెట్ గ్రౌండ్‌లో శనివారం మ్యాచ్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ప్రకాశం జిల్లా జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 302 పరుగులు చేసి ఆల్ అవుట్ అయింది. ప్రకాశం జట్టు బ్యాట్స్‌మెన్‌లు ఆనంద్ 92, గిరీష్ 69, అఖిల్ 51పరుగులు చేయగా పశ్చిమగోదావరి జిల్లా జట్టులోని యశ్వంత్ 4, హర్షవర్ధన్ మూడు వికెట్లు సాధించారు. అనంతరం బ్యాటింగ్ చేపట్టిన పశ్చిమగోదావరి జిల్లా జట్టు 195 పరుగులు చేసి ఆల్ అవుట్ అయ్యారు. పశ్చిమగోదావరి జిల్లా జట్టులోని రేవంత్ నాగకుమార్ 70 పరుగులతో ఒంటరి పోరాటం చేశాడు. ప్రకాశం జిల్లా జట్టు బౌలర్ మోహన్‌సాయి 5 వికెట్లు సాధించి గెలుపులో కీలక పాత్ర పోషించారు. ప్రకాశం జిల్లా జట్టులోని మరో బౌలర్ విష్ణుదత్తాకు రెండు వికెట్లు దక్కాయి. మ్యాచ్‌ను కె.వి.పురుషోత్తమరావు, ఎన్.సీతాపతిరావు పర్యవేక్షించారు.

గొడవలకు దిగితే రాజమండ్రి జైలే

ఎస్పీ మలికా గార్గ్



అమరావతి: పల్నాడు జిల్లాలో ఎక్కడ గొడవలు జరిగితే బాధ్యులపై కేసులు నమోదు చేసి రాజమండ్రి జైలుకు పంపటం ఖాయమని జిల్లా ఎస్పీ మలికా గార్గ్ హెచ్చరించారు. స్థానిక పోలీస్‌స్టేషన్ వద్ద శనివారం నిర్వహించిన సమావేశంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సమావేశానికి విశ్రాంత ఉపాధ్యాయుడు ఎస్.రామ్మోహనశర్మ అధ్యక్షత వహించారు. ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో శాంతి భద్రతలు పరిరక్షణే లక్ష్యంగా పోలీసుశాఖ నిరంతరం పనిచేస్తుందని, దీనికి ప్రజలందరూ సహకరించాలన్నారు. పోలింగ్ రోజున జరిగిన గొడవల్లో జిల్లాలో 160 కేసులు నమోదు చేసి సుమారుగా 1300 మందిని అరెస్టు చేశామని తెలిపారు. జిల్లా మొత్తం 144వ సెక్షన్ అమలులో ఉందని, ఎక్కడ జనం గుమికూడిన లాఠీచార్జి చేయాల్సిందేనన్నారు. పోలీసు శాఖలో క్రింద స్థాయిలో అధికారుల ఎటువంటి అలసత్వం ప్రదర్శించినా వారిపైన కూడా కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో తొలుత అమరేశ్వర కూచిపూడి నాట్య అకాడమీ కళాకారులచే కూచిపూడి నృత్యం ప్రదర్శించారు. ఏఆర్ అడిషనల్ ఎస్పీ రాజు, డీఎస్పీలు గురునాథ్ బాబు, నరసింహారావు, సీఐ బ్రహ్మం, మంగారావు, ఎస్‌ఐలు పవన్, వెంకటరావు పాల్గొన్నారు.

కారెంపూడిలో ఆంక్షలు కఠినతరం

కొనసాగుతున్న పోలీస్ పహారా

కారెంపూడి: సాధారణ ఎన్నికల సందర్భంగా కారెంపూడిలో నెలకొన్న అవాంఛనీయ ఘటనల నేపథ్యంలో పరిస్థితులు చక్కబడేంత వరకు 144 సెక్షన్‌ను కొనసాగిస్తామని తహసీల్దార్ జయవర్ధన్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 4వ తేదీ కౌంటింగ్ జరగనున్న నేపథ్యంలో శనివారం సాయంత్రం నుంచి ఎలాంటి మినహాయింపులు లేకుండా 144 సెక్షన్‌ను కఠినంగా అమలు చేస్తామని పేర్కొన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు కూడా సంయమనం పాటిస్తూ శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఇదిలా ఉంటే శనివారం సాయంత్రం నుంచి కారెంపూడిలో షాపులన్నింటినీ పోలీసులు మూసి వేయించారు. 144 సెక్షన్ 4వ తేదీ వేసేంత వరకు ఎవరూ కూడా బయట తిరగవద్దని షాపులు కూడా తీయవద్దని హెచ్చరించారు. తదుపరి తేదీ ప్రకటించేంత వరకు ఈ పరిస్థితి కొనసాగుతుందన్నారు. సీఐ ఎ శ్రీనివాసరావు, ఎస్‌ఐ అమీర్ పర్యవేక్షణలో కారెంపూడిలో వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నారు. అనుమానాస్పదంగా ఉన్న వాహనానికి సంబంధించిన పేపర్లు లేకున్నా ఆ వాహనాలను సీజ్ చేస్తున్నారు. అనుమానితులు సంచరిస్తే వివరాలను పోలీస్ శాఖకు తెలపాలని సీఐ కోరారు.

వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత ముఖ్యం

ర్యాలీని ప్రారంభించిన డీఎంహెచ్‌వో



ర్యాలీకి పచ్చజెండా ఊపుతున్న డీఎంహెచ్‌వో డాక్టర్ బి.రవి

నరసరావుపేట: ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించటం ద్వారా మలేరియా వ్యాధిని నివారించుకోవచ్చని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.రవి పేర్కొన్నారు. మలేరియా వ్యతిరేక మాసోత్సవంలో భాగంగా శనివారం జిల్లా మలేరియా అధికారి డాక్టర్ బి.రవీంద్ర రత్నాకర్ ఆధ్వర్యంలో జిల్లా వైద్యఆరోగ్యశాఖ కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీని పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ జూన్ నెల మొత్తం వ్యతిరేక మాసోత్సవంగా పాటించబడుతుందన్నారు. ప్రతి పీహెచ్‌సీతోపాటు సచివాలయం పరిధిలో ఈ వ్యతిరేక మాసోత్సవం నిర్వహించాలన్నారు. ముఖ్యంగా ఆశాలు, ఏఎన్‌ఎంలు, సూపర్‌వైజర్లు శ్రద్ధ వహించి ప్రజలకు మలేరియా మాసోత్సవం గురించి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వుండకుండా జాగ్రత్తలు తీసుకొని ఫ్రైడేను డ్రైడేగా పాటించాలన్నారు. నీటి నిల్వలను తొలగించి దోమల వ్యాప్తిని నిరోధించి మలేరియా, డెంగీ లాంటి వ్యాధుల బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. డెప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ కె.హనుమకుమార్, సబ్‌యూనిట్ అధికారులు కొల్లి శ్రీనివాసరావు, కుంభాల శ్రీనివాసరావు, ఎన్‌ఎస్ దుబ్బా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఆటోను ఢీకొన్న లారీ

- మహిళా కూలీ మృత్యువాత
- మరో ఇద్దరికి గాయాలు.. ఒకరి పరిస్థితి విషమం
- ప్రమాద బాధితులంతా నరసరావుపేట మండలం చీకటీపాలెం వాసులు



మృతురాలు షేక్ ఖాసింబీ



గాయపడిన షేక్ అమీరున్‌బీ

చిలకలూరిపేటటౌన్: కూలీలతో వెళ్తున్న ఆటో ప్రమాదానికి గురై మహిళ మృతి చెందిన సంఘటన శనివారం తెల్లవారుజామున జరిగింది. అర్బన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... నరసరావుపేట మండలం యల్లమంద గ్రామ సమీపంలోని చీకటిపాలెంకు చెందిన ముగ్గురు కూలీలు చిలకలూరిపేట పట్టణంలోని పసుమర్రు క్రమప్పలంలో ఇటుకల లోడింగ్ అన్‌లోడింగ్ పనుల నిమిత్తం శనివారం ఉదయం ప్యాసింజర్ ఆటోలో బయలుదేరారు. ఈ క్రమంలో పట్టణంలోని కొండ్రుపాడు వద్దకు రాగానే అదే మార్గంలో ఎదురుగా వస్తున్న లారీ వీరి ఆటోను ఢీకొంది. ఈ ప్రమాదంలో ఆటో ముందుభాగం ధ్వంసం కాగా, షేక్ ఖాసింబీ(29) తల మధ్య భాగం చిధ్రమవడంతో సంఘటనా స్థలంలోనే మృత్యువాత పడింది. మరో కూలీ షేక్ అమిరున్ బీకు తలకు లోతైన గాయం కాగా, మోకాలి వద్ద పూర్తిగా విరిగిపోయింది. అమిరున్‌బీని గుంటూరు జీజీహెచ్‌కి తరలించారు. ఆమె పరిస్థితి విషమంగా ఉంది. ఆటో డ్రైవర్ కోటి, మరో కూలీ షేక్ ఖాసింబీ స్వల్పగాయాలు కావడంతో చిలకలూరిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మృతురాలు షేక్ ఖాసింబీకి 11 ఏళ్ల కిందట పట్నూరుకు చెందిన చీకటిపాలెంకు చెందిన లాల్‌మొహమ్మద్‌తో వివాహం కాగా వారికి కుమార్తె, ఇద్దరు కుమారులు ఉన్నారు. అర్బన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మెడికల్ షాపులకు అనుమతి

నరసరావుపేట: జిల్లాలో మెడికల్ షాపులు తెరచి వ్యాపారం నిర్వహించుకునేందుకు జిల్లా ఎస్పీ మలికా గార్గ్ అనుమతి ఇచ్చారని పల్నాడు జిల్లా కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు కేవీ రంగారావు, అధ్యక్షులు వేణు మాధవరావు వెల్లడించారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీని కలిసి అభ్యర్థించామన్నారు. కొన్ని నిబంధనల మేరకు ఎస్పీ అంగీకరించారని తెలిపారు. నిబంధనలు పాటిస్తూ వ్యాపారాలు ఎస్పీని కలిసిన వారిలో కార్యదర్శి సుబ్రహ్మణ్యం, కోశాధికారి ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

WANTED
- Civil Engineer
- Draftsman Civil
- Office Assistant Computer Konowledge Must
- Electrician
- Self Loader / Bobcat Operator
- Fitters & Welders for Fabrication
- Cook (Full Time) with 3-5 years Exp.

Cell/Whatsapp: 93900 40925
koneruconstructionspvtltd@gmail.com

సాక్షి సండే క్లాసిఫైడ్స్

EDUCATION
M.S.M Inter(V) College, Guntur. 10th Pass అయిన వారికి MLT, MPHW (ఫీమేల్), Agriculture, Veterinary Courses లో అడ్మిషన్లు జరుగుచున్నవి. 7386706839, 7386406839

PARAMEDICAL
పారామెడికల్ Diploma in Medical Laboratory Technology, Diploma in Medical Imaging Technology, Diploma in Cath Lab Technology, Diploma in Operation Theater Technology, Diploma in Anaesthesia Technology, Inter, MLT, Inter MPHW (F) అడ్మిషన్లు జరుగుచున్నవి. తుమ్మల పుల్లయ్య బిల్డింగ్, VJA. Dr. T. రామకృష్ణ ® 98482 42880

SPOKEN ENGLISH
స్పోకెన్ ఇంగ్లీష్ కేవలం 35రోజుల్లో తెలుగు వచ్చిన వారు గ్రామరీతో సహా ధైర్యంగా స్పోకెన్ ఇంగ్లీష్ నేర్పబడును. విన్నర్ అకాడమీ 4/17, బ్రాడీపేట, గుంటూరు. సెల్: 7780618307, 9440181408

REAL ESTATE
[illegible]

AGRILAND FOR SALE
[illegible]

FLAT FOR SALE
[illegible]

HOUSE FOR SALE
[illegible]

OLD BUILDINGS
[illegible]

PLOT FOR SALE
[illegible]

TO-LET COMMERCIAL
[illegible]

LEASE / SALE
[illegible]

SERVICES

BUSINESS OFFER
[illegible]

BOREWELLS
[illegible]

MARRIAGE SERVICES
[illegible]

వధువు కావలెను
[illegible]

PEST CONTROL
[illegible]

WANTED
[illegible]

Wanted Male Campus incharges, Male Marketing Vice Principals and Executives. Qualification Any Degree Must be married. Salary Upto Rs.20000/- Place of work Master Minds College, Guntur. Contact: 9248733344

Kanna Schools, Guntur require English, Hindi, Maths, Science, Social studies, Computer Faculty for Higher & Lower classes and Mother teachers. Whatsapp ® 9440644248

Young & Good Looking Female Tele Caller & Receptionist to Join Our Multinational Trading Company with Communication Skills in Telugu, English & Basic Computer Knowledge ® 9676515257, Guntur

Qualified Teachers for Nur-10th all subjects, PET, Incharges Munnangi High school, NGO colony, Gnt.Cont ® 8106208304, 8801970071

Wanted Teachers LKG to 10th Class All Subject. Good Salary only guntur Local Cont : Viswa Janani High School, 6/1, indira colony, Sangadigunta, Guntur. 8555883767

Wanted Sales Agencies & Sales Executives for all types of Bank Loans and Insurance Products. ® 90002 11004

సాక్షి క్లాసిఫైడ్స్ గుంటూరు ప్యాక్ రూ.475/- మాత్రమే 7075167541 7075167663

గమనిక
[illegible]

కెనరా బ్యాంక్ Canara Bank
ఎ ఆర్ ఎమ్ బ్రాంచ్, సర్కిల్ ఆఫీసు, డి.నం. 54-15-4/5, 2వ అంతస్తు, లక్ష్మి అవెన్యూ, శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ, రింగ్ రోడ్డు, విజయవాడ ఏపీ-520008. ఫోన్: 8331011695. ఇ-మెయిల్: armvij@canarabank.com

స్థిరాస్తుల అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

[illegible]

ఇ-వేలం తేదీ & సమయం: 21.06.2024, ఉ. 10.30 గం.ల నుండి ఉ. 11.30 గం.ల వరకు

ధరావత్తు సమర్పించుటకు ఆఖరి తేదీ: 19.06.2024, సాయంత్రం గం. 4.30 నిల లోపు

క్ర.నం.	రుణగ్రహీత / హామీదారుల & బ్రాంచ్ వివరాలు	బకాయి మొత్తం	తనఖాలో ఉన్న ఆస్తి వివరములు	రిజర్వు ధర (రూ.లో)	ఇ.ఎం.డి. (రిజర్వు ధరలో 10%)
1	[illegible]	రూ. 1627.84 లక్షలు	[illegible]	రూ. 25.00 లక్షలు	రూ. 2.50 లక్షలు
			[illegible]	[illegible]	[illegible]
2	[illegible]	రూ. 399.94 లక్షలు	[illegible]	రూ. 22.17 లక్షలు	రూ. 2.22 లక్షలు
3	[illegible]	రూ. 336.23 లక్షలు	[illegible]	రూ. 5.30 లక్షలు	రూ. 53,000
4	[illegible]	రూ. 381.59 లక్షలు	[illegible]	రూ. 48.42 లక్షలు	రూ. 4.90 లక్షలు
			[illegible]	రూ. 74.87 లక్షలు	రూ. 7.50 లక్షలు
5	[illegible]	రూ. 331.62 లక్షలు	[illegible]	రూ. 0.90 లక్షలు	రూ. 90,000/-
			[illegible]	రూ. 6.30 లక్షలు	రూ. 63,000/-
6	[illegible]	రూ. 329.11 లక్షలు	[illegible]	రూ. 20.73 లక్షలు	రూ. 2.08 లక్షలు
			[illegible]	రూ. 20.73 లక్షలు	రూ. 2.08 లక్షలు
7	[illegible]	రూ. 773.38 లక్షలు	[illegible]	రూ. 323.00 లక్షలు	రూ. 32.30 లక్షలు
			[illegible]	రూ. 18.64 లక్షలు	రూ. 1.87 లక్షలు
			[illegible]	రూ. 57.00 లక్షలు	రూ. 5.70 లక్షలు
			[illegible]	రూ. 50.00 లక్షలు	రూ. 5.00 లక్షలు
			[illegible]	రూ. 19.00 లక్షలు	రూ. 1.90 లక్షలు
			[illegible]	రూ. 87.51 లక్షలు	రూ. 8.76 లక్షలు
8	[illegible]	రూ. 238.18 లక్షలు	[illegible]	రూ. 39.00 లక్షలు	రూ. 3.90 లక్షలు
			[illegible]	రూ. 18.00 లక్షలు	రూ. 1.80 లక్షలు
			[illegible]	రూ. 10.00 లక్షలు	రూ. 1.00 లక్షలు

[illegible] www.canarabank.com [illegible] 8331011695

తేది: 30.05.2024, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్